బాలికలకు ఆటవస్తువులు పంపిణీ

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని వరికుంట్ల కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని బాలికలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్యారం బోర్డు, త్రో బాల్, వాలీబాల్, చెస్ , స్కిప్పింగ్ రోప్ లు, షటిల్ వంటి తదితర ఆట వస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. కోనేరు హంపి, పి.టి. ఉషా వంటి మహిళా క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి, పాఠశాల యస్.ఓ. పి. మెర్సీ రాణి, సంస్థ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, అపర్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించాలి



విశాలాంధ్ర-సిద్ధవటం: సిద్ధవటం మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎం శంకరయ్య, సిద్ధవటం జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ శ్రీరాములు, టోఫెల్ కడప జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి సిద్ధవటం మండలం దిగువపేట హరిజనవాడ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పిల్లలలో తగిన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు లెసన్ ప్లాన్లు, డైరీలు తప్పనిసరిగా తగువిధంగా రాస్తూ మండలంలో అన్ని పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సిద్ధవటం హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాఠశాల సమయానికి హాజరై జరగవలసిన కార్యక్రమాలను సక్రమంగా జరపవలెనని సూచించారు.

బ్రహ్మపథం నేషనల్ కోఆర్డినేటరుగా భవ్య

విశాలాంధ్ర-పులివెందుల: బ్రహ్మపథం నేషనల్ కో ఆర్డినేటరుగా భవ్య దొండ్ల వాగు నియమితులయ్యారు. ఆ మేరకు బ్రహ్మపథం గురూజీ కృష్ణమాచార్య ఆశీస్సులతో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా భవ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవరచు కోవాల న్నారు. ఆధ్యాత్మికం, ధ్యానం, యోగ, వ్యాయామం వంటి సాధనముల ద్వారా ప్రతి మనిషి ప్రశాంతంగా ఉండటంతో పాటు శారీరకంగా ఆరోగ్యంగా ఉండగలరన్నారు. అంతేకాకుండా సగటు మనిషిలోని మానసి క రుగ్మతలు తొలగిపోయి ప్రశాతం జీవనం కొనసాగించే అవకాశం ఉందన్నారు. మనకు వంశవృక్షమైన పూర్వీకులను గౌరవించడం మన సత్ సంప్రదాయమన్నారు. ఆధ్యాత్మిక భావాలను అలవరచుకోవడం వల్ల మనిషి జీవన విధానం, జీవిత లక్ష్యం సాధించవచ్చున్నారు. శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కాలజ్ఞానములు, బ్రహ్మంగారి ఉపాసకులు, మఠం మహిమలను రాష్ట్ర నలుదిశలా తెలియజేసేందుకు బహ్మపథం స్థాపించారన్నారు. ఈ బ్రహ్మపథంలో తనకు నేషనల్ కో ఆర్డినేటరుగా అవకాశం ఇవ్వడం పట్ల తనకెంతో సంతోషంగా ఉందన్నారు.

పెన్నానదిలో దెబ్బతిన్న పైపులైన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక నీటి సరఫరాకు ఉద్దేశించిన పైపులైన్ పెన్నానదిలో దెబ్బతిన్న నేపథ్యంలో పట్టణ ప్రజలు నీటిని పొదు పుగా వాడుకోవాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ కోరారు. పైపులైన్‌కు మరమ్మత్తు పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరిం చడం జరుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎంఎస్ఆర్ కాలనీలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాలు

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణంలోని మదనపల్లి రోడ్డు మార్గంలో వున్న ఎంఎస్ఆర్ కాలనీలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని కొలువుదీరిన గణనాథుని మండపం వద్ద ప్రముఖ పారిశ్రామికవేత్త సీనియర్ వైకాపా నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ మడితాటి సరోజమ్మ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి మడితాటి శ్రీనివాసులు రెడ్డి గారు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం ఎస్ ఆర్ కాలనీలో కొలువుదిరిన గణనాథుని మండపం వద్ద ప్రతిరోజు దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎం ఎస్ ఆర్ కాలనీ ఏర్పడిన తర్వాత గత ఏడాది కూడా అన్నదాన కార్యక్రమాలతో కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈ ఏడాది కూడా ఉత్సవ కమిటీ సభ్యులు సమిష్టిగా వినాయక చవితి వేడుకలను సంబరంగా ప్రశాంతంగా నిర్వహిస్తుండడం హర్షిణీ యమన్నారు. ఆకలితో ఉన్నవారికి ఒక పూట అన్నదానం చేయడం వచ్చే పుణ్యం ఎందులోనూ రాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తప్పెట్ల సుబ్బారెడ్డి, మహమ్మద్ అరమటి జంగం రెడ్డి, రామలింగారెడ్డి, మనోహర్ రెడ్డి, నరేంద్ర చారి, సురేష్, రెడ్డయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

29న ఉచిత కంటి వైద్యం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు లోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 29వ తేదీ రక్తదాన శిబిరం ఏర్పాటు ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో కళాశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకట శివ, జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు వెంకట శివ విజన్ సెంటర్ ఐటెల్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మైదుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు ఉచితంగా రక్తాన్ని అత్యవసర సమయంలో గర్భిణీలకు, అత్యవసర పరిస్థితిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఈ రక్తం ఉపయోగపడుతుందని శ్రీ బాల శివ కళాశాల ఉపాధ్యాయ బృందం ఆలోచించి విద్యార్థులతో చర్చించి సమాజసేవ లో భాగంగా రక్తదానం చేయడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా అనేక మంది జీవితాలను రక్షించిన వాళ్ళం అవుతామని ప్రాణపాయో స్థితిలో ఉన్న వారిని పునర్జన్మగా ప్రాణం పోసి బతికించిన వారమవుతామని అవసరమైనంతవరకు మన ప్రయత్నం మనం చేయాలని అది కూడా సమాజసేవ దేశభక్తిలో భాగమని తెలిపారు.

విజయ పరంపరను కొనసాగిస్తున్న బీరం విద్యార్థులు

విశాలాంధ్ర - చెన్నూరు : ఆట ఏదైనా విజయం తమ సొంతమని నిరూపించి వరుస విజయాలతో దూసు కెళ్తున్న బీరం విద్యా ర్థులు. ఎస్ జి ఎఫ్ ఐ నిర్వహించిన అండర్ -19 త్రో బాల్ బాలుర మరియు బాలికల విభాగం లో నిర్వహించిన పోటీలలో బీరం విద్యార్థులైన బి. నాని కుమార్ రెడ్డి , తేజేశ్వర్, సి. గంగి రెడ్డి, బి చరిత, ఎస్ గంగ సాయి శ్రీ, ఆర్ జె.మధు హర్షిని మరియు సీ.జె.నిఖిత గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావ డం జరిగింది. అలాగే ఫుట్బాల్ అండర్ -19 బాలుర మరియు బాలికల విభాగంలోనూ బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల విద్యార్థులైన సుశాంత్,ఉదయ్ ప్రకాష్, శృతి, దీక్షితలు అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి,చైర్ పర్సన్ సరస్వతమ్మ , డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధిస్తున్న వరుస విజయాలకు సంతోషించి ఏ క్రీడల్లో అయినా గెలుపు తమ సొంతమని సగర్వంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు, త్రోబాల్ పోటీలకు ఎంపికైనందుకు వారిని అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా వారు అత్యున్నత ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో బీరం పాఠశాల పేరును నిలబెడతారు అని తెలియజేశారు. విద్యార్థుల వరుస విషయాలకు వ్యాయామశిక్షణ ఉపాధ్యాయులైనటువంటి ఏ.సురేష్ బాబు, ఎం. బాలసుబ్రమణ్యం,బి.త్రివేణి ఉమా మహేశ్వరి, రాజేంద్ర మరియు తదితరుల నిరంతర కృషి, పట్టుదల మరియు శ్రమ కారణమని తెలియజేసి వారిని మెచ్చుకున్నారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్ పాల్గొన్నారు.

ప్రాణాహాన్ని ఉంది కాపాడండి

విశాలాంధ్ర -మదనపల్లి: సిటిఎం గ్రామం గిరి జన కాలనీవాసులు, సోమల గడ్డకు చెందిన అన్ని కులాలకు చెందిన వ్యక్తులు కలసి. చిత్తూరు రంగనా థం చిత్తూరు గంగాధర్‌పై, వారి అనుచరులపై డీఎస్పీ మరియు తహసిల్దా ర్ కి ఫిర్యాదు చేశారు. వీరిద్దరిని సిటిఎం గ్రామం నుంచి వారి సొంత గ్రామానికి పంపించవలసిందిగా డిమాండ్ చేశారు. అనంతరం అన్నమయ్య జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి వినతి పత్రాలను సమర్పించారు. ప్రజల మాన ప్రాణాలతో చలగాట మాడే ఈ క్రూరులను కఠినంగా శిక్షించాలని వీరు కోరారు. గ్రామంలో ఉండాలంటే భయంగా ఉందని అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి ప్రజల స్వేచ్ఛ వాతావరణంలో బతికే విధంగా చూడాలని కోరారు.

రాఘవేంద్రమ్మకు ఘన సన్మానం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం గుణకన పల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయనిగా పనిచేస్తున్న రాఘవేంద్రమ్మకు ఘనసన్మానం లభించింది. విధి నిర్వహణలో బాధ్యాయుతంగా పనిచేసిన రాఘవేంద్రమ్మకు ఉత్తమ ఉపాధ్యాయనిగా అవార్డు పొందారు. ఈ నెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సం పురస్కరించుకుని ఆ మేరకు అవార్డును అమెకు అందజేశారు. ఎంఈవో నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో గుణకనపల్లె ప్రాథమిక పాఠశాలలో రాఘవేంద్రమ్మ ఇన్‌చార్జి హెచ్ఎమ్‌గా ఉన్న సమయంలో అప్పట్లో 17 మంది నుంచి 70 మంది విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు విశేష కృషి చేశారన్నారు. ఈ క్రమంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో రాఘవేం ద్రమ్మను బుధవారం ఘనంగా సత్కరించామ న్నా రు. ప్రతి ఉపాధ్యాయుడికి రాఘవేంద్రమ్మ స్ఫూర్తి కావాలని ఆయన కోరారు.

రక్తహీనత సమస్యలను అధిగమించాలి

విశాలాంధ్ర-పీలేరు: గర్భవతులు బాలింతలు చిన్నపిల్లలు, తల్లుల్లోని రక్తహీనత సమస్యలను అధిగమించాలని పీలేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాజమ్మ తెలిపారు. బుధవారం స్థానిక ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్స వాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణం కోసం తల్లీ, పిల్లలు, గర్భవతులు, బాలింతలను ఆరోగ్యంగా ఉంచాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ అంగన్వా డీ కార్యకర్తల దగ్గర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఐసిడి ఎస్ సూపర్వైజర్ స్వరూప, సిహెచ్ఓ నిషిత, మహిళా పోలీసు లు షర్మిల, కవిత, ఆశ వర్కర్ కృష్ణమ్మ, అంగన్వాడీ కార్యకర్తల సంఘం రాష్ట్ర కన్వీనర్ చిన్నమ్మ, శాంత, రోజ, కళావతి, లక్ష్మీ, పార్వతి, గౌసున్నిస, గర్భవతులు పాల్గొన్నారు.

పంతుల పవన్‌కు టూరిజం జర్నలిస్ట్ ఎక్సలెన్స్ అవార్డ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టూరిజం జర్నలిస్టు విభాగంలో ఉత్తమ కథనాలు అందించిన సాంస్కృతిక విలేఖరి పంతుల పవన్ కుమార్ టూరిజం జర్నలిస్ట్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. బుధవారం విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా అవార్డును అందుకున్నా రు. పర్యాటక రంగంలో ఆయనదైన శైలిలో కథనాలు రాసిన పవన్ కుమార్ 2017, 2019 లో కూడా ఈ అవార్డును అందుకున్నారు. పంతుల పవన్ కుమార్ అందుకోవడం పట్ల కడప జిల్లా పర్యాటకశాఖ అభిమానులు, తెలుగు అధికార భాషా సంఘం సభ్యులు టి వెంకటయ్య, కొండూరు జనార్దన్ రాజు, పోతుల వెంకట్రామిరెడ్డి, పర్యాటక ఫోటోగ్రాఫర్స్ గొబ్బూరి కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ సీఈవో కన్నబాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజిత భార్గవ్, ఏపీ ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో జలప్ప హాస్పిటల్ గుండె పరీక్షలు

విశాలాంధ్ర -మదనపల్లె: సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ గుండెకు సంబంధిత పరీక్షా శిబిరాన్ని కళాశాల మిట్స్ - యెన్.ఎస్.ఎస్ నిర్వహించినారు. ఆర్.ఎల్ జలప్ప హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ టమాకా, కోలార్ సహకారంతో ఈ పరీక్షలను నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ అన్నారు. కళాశాలలో ని డిస్పెన్సరి నందు ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ ప్రారంభించినారు. గుండె మన శరీరంలో ముఖ్య భాగం అని, దీనిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రిన్సిపాల్ యువరాజ్ అన్నారు. ముందు నుంచి గుండె ఆరోగ్యం గురించి పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీని వల్ల ఎలాంటి సమస్యలు రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 2%ఐ% ఎకోకార్డియోగ్రఫీ టెస్ట్ ద్వారా పరీక్షలను నిర్వహించినట్లు ఆయన అన్నారు. సుమారు 150 మంది దాకాఈ పరీక్షలను చేయించుకున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమం లో డాక్టర్ చెన్నయ్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అవయవదానం విలువలను గుర్తించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రతి విద్యార్థి అవయవ దానం విలువలను గుర్తించాలని ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్చతహా సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్త్రీస్, పులివెందుల స్నేహితఅమృతహస్తం సేవా సమతి ఆధ్వర్యంలో అవయవదానం, రక్తదానం అంశాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాంజేయులు మాట్లాడుతూ అవయవదానం లేదా రక్తదానం మరొకరికి ప్రాణదానమన్నారు. ఈ రెండు అంశాలపై విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సేవా సమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ అవయవదానం విశిష్టతను అందరూ గుర్తించాలన్నారు. సర్వ జీవానికి మూలం రక్తమని స్వజీవుల క్షేమాన్ని కలిగించటానికి ప్రతి ఒక్కరూఅవయవదానంమీద దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, కో ఆర్డినేటర్లు డాక్టరు ఓబులరెడ్డి, డాక్టరు మల్లేశ్వరమ్మ, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమసేవా విస్తరణాధికారిగా రాఘవేంద్రరారెడ్డి

విశాలాంధ్ర-లింగాల: ఉద్యాన పంటలను రైతులకు మరింత చేరువగా చేసి వాటి విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంలో విశేష కృషి చేసిన పులివెం దుల ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రా రెడ్డికి ఉత్తమ సేవా విస్తరణాధికారి అవార్డును కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టూట్ సదరన్ రీజన్ హైదరాబాద్ వారు ప్రకటించారు. నేషనల్ కాన్ఫరెన్సు ఆన్‌నెక్స్ట్ జనరేషన్ ఎక్‌టెన్షన్ ఫర్ ఎవల్వింగ్ రీసైలెంటు అగ్రి ఎకోసిస్టమ్స్ అనే అంశంపై జాతీయస్థాయి సెమినార్‌ను హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాలల్లో వ్యవసాయ, అనుబంధ శాఖలలో ఉత్తమ విస్తరణ సేవలు అందించిన అధికారులకు అవార్డులు అందజేశారు. ఈ క్రమంలో పులివెందుల ఉద్యానశాఖ అధికారిగా పనిచేస్తున్న గువ్వా రాఘవేంద్రారెడ్డికి ఉత్తమ సేవా విస్తరణాధికారి అవార్డును ఎక్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టూట్ డైరెక్టరు జగన్‌మోహన్‌రెడ్డి, డైరెక్టరేట్ ఆఫ్ ఎక్‌టెన్షన్ అధికారి సుధారాణి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ అవార్డు తనకు వచ్చినందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అవార్డు గ్రహీత రాఘవేంద్రారెడ్డి అభినందనలు తెలిపారు.

శివాలయం అభివృద్ధికి సహకారం అందించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లో ఉన్న డీఏడ బ్ల్యా కళాశాల స్థలం శివాలయానికి చెందిన దని, ఆనాడు నామినల్ రేటు చెల్లించి విద్యాభివృద్ధి కోసం ఇచ్చిన స్థలంలో ప్రస్తుతం రియల్ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నవారు శివాలయం అభివృద్ధికి సహకారం అందించాలని శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం శివాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొత్తమిద్దె రఘురామిరెడ్డి మాట్లాడుతూ శివాలయానికి చెందిన 18ఎకరాల 18సెంట్లలో 11ఎకరాల స్థలం విక్రయించేందుకు ప్రత్యేక జీఓ ద్వారా తీసుకువచ్చారని అన్నారు. ఈ జీఓ మేరకు కళాశాలను అభివృద్ధి చేయలేదన్నారు. ఆ స్థలంలో ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారని అన్నారు. శివాల యం అభివృద్ధికి సహకారం అందిస్తామని ఆయన కోరారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు మల్లికార్జున, గోవర్ధన్‌రెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర -చెన్నూరు : మండలంలోని కొండపేట గ్రామంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని మండల అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, కొండపేట మాజీ సర్పంచ్ మన్నె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టా రు. బుధవారం సాయంత్రం గ్రామ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో రాలిన చేపట్టడం జరిగిందని మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. చంద్ర బాబుపై నిందలు మోపి చేయని తప్పును కూడా చేశారు అన్న విధంగా చూపించి అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికి ఏ తప్పు చేయని చంద్రబాబుపై అదే అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు తెలుసుకుని ప్రవర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరెడ్డి శివారెడ్డి, షబ్బీర్ హుస్సేన్, కొండపేట సుధాకర్ రెడ్డి, బాసు, పెద్ద కృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి, మల్లేష్ రెడ్డి, శ్యామ్, రమేష్, కాసిం పీరా, భాస్కర్, చిన్న కాశం ఫిరా, సంజీవరాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పూర్తిచేయాలి :ఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం సబ్ డివిజన్ పరిధిలోని వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, తాలుకా పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. అనంతరం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కేసులు గురించి వివరాలను ఏఎస్పీ ప్రేరణకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో కేసులను త్వరగా పూర్తిచేయాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలైన మట్కా జూదం, క్రికెట్ బెట్టింగ్ వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి, అసాంఘీక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించే విధంగా ప్రతి ఒక్కరు వృత్తి ధర్మాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఇబ్రహీం, నారాయణయాదవ్, రాజారెడ్డి, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పీలేరు: మొబైల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని అలా చేస్తే డ్రైవర్ల పై కఠిన చర్యలు తప్పవని స్థానిక సీఐ సురేష్ అన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణం లో మండల పరిధిలోని ట్రాక్టర్ డ్రైవర్ల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి హాజరైన డ్రైవర్లను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు .అలాగే ప్రమాదాలు నివారించడానికి డ్రైవర్లంతా నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు .డ్రైవర్లు ముఖ్యంగా మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా చూసుకోవాల్సి నా అవసరం ఉందన్నారు . తమ లైసెన్స్అప్డేట్ దగ్గర పెట్టుకోవాలని తమ ట్రాలీలకు ఎర్ర రంగు రేడియం స్టిక్కర్స్ అతికించుకోవాలని సూచించారు .ఈ నిబంధనాలను పాటించని డ్రైవర్లు ట్రాక్టర్ల యజమానుల పైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు

రైతుల శ్రేయస్సుకోసమే ఏకలవ్య ఫౌండేషన్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో బుధవారం బ్రహ్మంగారిమఠం రైతు ఉత్పత్తిదారుల కంపెని వారి ఆధ్వర్యంలో మహాసభను ఏర్పాటుచేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 10000పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏకలవ్య ఫౌండేషన్ మరియు చిన్న రైతు వ్యాపార సహకార సంస్థ సహకారంతో 10మంది డైరెక్టర్లతో బ్రహ్మంగారిమఠం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఏర్పాటుచేయడం జరిగింది. ఇందులో ఇప్పటివరకు 150మంది సభ్యత్వం తీసుకున్నారు. ఈ కంపెనీ 2022-23సంవత్సరానికి గాను ఇప్పటివరకు రైతులకు అతి తక్కువ ధరలకు ఆముదం పిడి బస్తాలు, పెట్రోల్ పంపులు, టార్పాలిన్ పట్టలు, మినుములు తి తక్కువ ధరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషివిజ్ఞాణ కేంద్రం వనిపెంట నుండి ఎన్.విద్యారాణి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హర్షిత, మృత్తిక విభాగ శాస్త్రవేత్త బిఎస్‌కాంతి, బ్రహ్మంగారి మఠం రైతుఉత్పత్తిదారుల కంపెని లిమిటెడ్ గౌరవఅధ్యక్షులు ఊటుకూరు పెద్దిసిద్ధారెడ్డి, కోశాధికారి బసిరెడ్డి రామచంద్రారెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాటతప్పని సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇచ్చిన మాట కోసం కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధికరణ కోసం అసెంబ్లీలో చట్టం ఆమోదించినందులకు ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదములు. 25 సంవత్సరాలనుండి రెగ్యులర్ కాకుండా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్ విషయం ప్రభుత్వం తో అనేక దఫాలు మాట్లాడి ముఖ్యమంత్రిని ఒప్పిఇంచి 2014 నుండి అందరిని రెగ్యులర్ చేయించిన ఏ పి యన్ జి వో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె. వి. శివారెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన ఎన్ జి వో కడప జిల్లాఅధ్యక్షులు బి శ్రీ నివాసులు, ఏపిఎన్.జి.వో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి రవికుమార్ ఒక ప్రకటనలో అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ అనే కల సాకరమైన వేళ.. వారి ఆనందాలకు హద్దులేవు రెగ్యులర్ అవుతున్న కాంట్రాక్టు ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

పేరుకు పోయిన చెత్త ..దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని నరసరాం పేటలో వారం రోజులుగా చెత్త తొలగించలేదని స్థానికులు పేర్కొన్నారు.దీంతో చెత్త చెదారం పెరిగిపోయి కుళ్లి దుర్వాసనలు వెదజల్లుతున్నాయి.స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. వార్డు మెంబరు దృష్టికి తీసుపోతే పంచాయితీ అదికారుల దృష్టికి తీసుకుపోయాను తొందరలోనే చెత్తను తొలగిస్తారు అంటున్నారు తప్ప ఇంతవరకు చెత్త తొలగించలేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ నీతి మాటలు వల్లిస్తున్న పంచాయితీ అదికారులకు నరసరాంపేటలో పేరుకు పోయిన చెత్త కనిపించలేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.పరిశుభ్రత లోపించడంతో దోమలు ఈగలు పెరిగిపోయి ఆనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిల్వ ఉన్న చెత్త చెల్లాచెదురుగా పోయి అపరిశుభ్రంగా మారిపోయింది.చెత్త తొలగించకపో వడంతో పందులు కుక్కలు వచ్చి అపరిశుభ్రం చేస్తున్నాయి. అపరిశుభ్రం వలన మలేరియా, ఫైలేరియా ,టైఫాయిడ్ ,డెంగ్యూ,మెదడు వాపు,తదితర విష వ్యాదులు వచ్చే ప్రమాదాలు పొంచి ఉన్నాయి.ఈ వ్యాదులు స్థానికులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి.నరసరాంపేటకు దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పేరుకు పోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ముఖ్యమంత్రి జగన్ ఆదుకోవాలని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి డిమాండ్ చేశారు. లింగాల మండల వ్యాప్తంగా రెండురోజుల పాటు కురిసిన వర్షాలకు దెబ్బతిన్న టమాట, అరటి పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే రైతులు వారి పంటలను నష్టపోయినా ఇంత వరకు ఏ ఒక్క అధికారి కూడా పరిశీలించిన దాఖలాలు లేదవన్నారు. ముఖ్యంగా లింగాల కుడికాల్వ పక్కన రేగడి వంకకు భారీగా వర్షపునీరు వచ్చి రైతు పంట పొలాలను ముంచెత్తిందన్నారు. ఇందుకు ప్రధానంగా రేగడి వంకకు ప్రమాదం ఎక్కువున్న ప్రాంతంలో హైలెవ్ వంతెన కాకుండా కల్వర్లు ఉండటంతో నీటి ఉధృతికి పంటపొలాలు దెబ్బతిన్నాయన్నారు. వైఎస్ కుటుంబ సభ్యులకు ఏళ్ల తరబడి అండగా ఉంటున్న లింగాల మండల రైతులకు ఇంత వరకు భరోసా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. నీటి పారుదల అధికారులు స్పందించి కల్వర్లు ప్రాంతంలో హైలెవల్ వంతెన నిర్మిస్తామని హామీనిచ్చి వెళ్లారన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఇంత వరకు నష్టపోయిన రైతులను ఆదుకుంటాని ఏ ఒక్కరూ కూడా భరోసా ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు పులివెందులలో ఉంటూ కూడా ఎలాంటి ప్రయోజనంలేదన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఆ దిశగా దెబ్బతిన్న రైతులను ఆదుకోవడంతో పాటు తదుపరి సాగుకు ప్రత్యామ్నాయం కల్పించాలని టీడీపీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు రవి వెల్లడించారు. నష్టపోయిన రైతులను కలెక్టరు వద్దకు తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు భరత్‌రెడ్డి, అమర్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

తహశీల్దార్ కార్యాలయానికి తాళంవేసిన రైతు

విశాలాంధ్ర-లింగాల: ఎన్నో నెలలుగా భూ సమస్యను పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన సమస్య పరిష్కారం కావడంతో బుదవారం లింగాల తహశీల్దార్ కార్యాలయానికి రైతు తాళం వేశాడు. లింగాలకు చెందిన తేరా చంద్రారెడ్డి అను రైతు భూ సమస్యను పరిష్కరించలేదని ఆవేదనతో తహశీల్దార్ కార్యాలయానికి బుధవారం తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు చంద్రారెడ్డి మాట్లాడుతూ తనకున్న 12 ఎకరాల పొలంలో లింగాల కుడికాల్వకు కొంత భూమి కోల్పోయానని, ఆ భూమిని తొలగించి మిగిలిన భూమికి సంబంధించి రహదారి సమస్య ఉండటం అలాగే పొరుగు రైతు తన భూమికి సంబంధించి అధిక విస్తీర్ణం ఉండటంతో సమస్య ఏర్పడిందన్నారు. రహదారి సమస్యను పరిష్కరించి అధిక విస్తీర్ణ సమస్యను పరిష్కరించాలని ఎన్నో మార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదని పైగా ఈ విషయమై సివిల్‌కోర్టుకు వెళ్లమని ఓ ఉచిత సలహా ఇచ్చారన్నారు.

విద్యుత్ ఛార్జిల పెంపుదలను నిరసిస్తూ..

కలెక్టరేట్ వద్ద వామపక్షాల నిరసన..

- స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు
- ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించకుంటే తగిన మూల్యం తప్పదు
: వామపక్ష నేతలు హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : విద్యుత్ చార్జీల పెంపుదలను తక్షణం ఉపసంహరించుకోవాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని విడనాడాలని లేకపోతే జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుదని సీపీఐ, సీపీఎంజిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రమణయ్య, ఆర్ఎస్పీ నేత సుబ్బరాయుడు, న్యూ డెమోక్రసీ రాము, ఫార్వర్డ్ బ్లాక్ జయవర్ధన్ లు పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బుధవారం రాష్ట్రవ్యాప్త నిరసనల్లో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ నుండి ర్యాలీగా వచ్చి కడప కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలు మాట్లాడుతూ పాదయాత్రలో కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిశ్రమలు మూతపడుతున్నాయని విమర్శించారు. వ్యవసాయ పంపుసెట్లకు, ఇళ్లకు బిగిస్తున్న

స్మార్ట్ మీటర్ లు పెద్ద కుంభకోణం అని, బిగించడం ను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టబోమని కేంద్ర ప్రభుత్వానికి తెగేసి చెబితే జగన్ ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ చెప్పినట్లు చేస్తున్నారని మండిపడ్డారు. ఆదానితో సహా వివిధ కార్పొరేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక, ప్రమాదకర ఒప్పందాలు చేసుకుంటూ ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని ధ్వంసం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. విద్యుత్ ట్రూ అప్,సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సుంకం రద్దు చేయాలని, వడ్డీ భారాన్ని వినియోగదారులపై వేసే ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి తిరస్కరించాలని వారు డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమ తరహాలో రాష్ట్రంలో ఉద్యమానికి ప్రజలు సమాయత్తం కావాలన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని, విద్యుత్ ప్రైవేటీకరణను విడనాడాలని, స్మార్ట్ మీటర్లను బిగించొద్దని లేకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ ఆందోళనకు కాంగ్రెస్ నేత సత్తార్, లోక్ సత్తా నేత శ్రీకృష్ణ, ఆప్ నేత శ్రీనివాసులు సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు యన్ వెంకట శివ, రామ్మోహన్ రెడ్డి, వామపక్ష నాయకులు నాగ సుబ్బారెడ్డి,ఎంవి సుబ్బారెడ్డి, బషీరున్నీసా, కేసీ బాదుల్లా, బెల్లం మనోహర్, శివ నారాయణ,సత్యం, శ్రీనివాసరెడ్డి, అన్వేష్, ఐయన్ సుబ్బమ్మ, తక్కోలి మనోహర్ రెడ్డి, సావంత్, లింగన్న ,శంకర్ నాయక్,భాగ్యలక్ష్మి, వెంకట్రాముడు, నాగేశ్వరరావు,చంద్రారెడ్డి, డిఎం ఓబులేష్, మునెయ్య, మైనుద్దీన్, వలసిగాండ్ల సుబ్బరాయుడు, హమీద్, సిఆర్వి ప్రసాద్, నారాయణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్టిట్యూడ్, రీజినింగ్‌పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆప్టిట్యూడ్, రీజినింగ్ అను అంశాలపై బిటెక్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు అవగాహనా సదస్సు ను నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ట్రైనర్ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగాలు పొందడం ఎలా అన్న అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపల్ వసుంధర మాట్లాడుతూ ఇలాంటి అవగాహనా సదస్సులు పీపీఎస్‌సి, యుపిఎస్‌సి, ఇతర ఉద్యోగాలకు ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకుని ఆశించిన లక్ష్యాలను సాధించాలని ఆమె విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంటు ఆఫీసరు డాక్టరు మురళీ, అసిస్టెంటు ఆఫీసర్ డాక్టర్ సాంబయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-వేంపల్లె: రోడ్డు ప్రమాదంలో సుమారు 8 మంది కూలీలు గాయపడిన సంఘటన వేంపల్లె పంచాయతీ పరిధిలోని హనుమాన్ జంక్షన్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. వేంపల్లె నుంచి తాటిమాకులపల్లెకు వెళ్లేందుకు కూలీలతో ఓ ఆటో బయలుదేరింది. వేంపల్లె-కడప మార్గంలోని హనుమాన్ జంక్షన్ వద్దకు చేరే సమయానికి అటు వైపు నుంచి వస్తున్న పెట్రోల్ ట్యాంకరు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన క్షతగాత్రులను వైద్య చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాల్‌నాయక్ వెల్లడించారు.

ఆరాధనోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించే సద్గురు యోగి రామానందయతీంద్రుల ఆరాధనోత్స వాల ను విజయవంతం చేయాలని స్వామి వారి శిష్య బృందం కోరింది. ఈ నెల 16వ రోజు రామానంద యతీంద్రుల ఆరాధన మహోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బృందం తెలిపింది. స్వామి వారి 48వ ఆరాధనోత్స వానికి భక్తులు తరలిరావాలని శిష్యబృందం విజ్ఞప్తిచేసింది.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. డా.శ్రీనాథ్ వారిని పరీక్షించారు. కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో వీరి ఆరోగ్యాలపై జాగ్రత్తలు తప్పనిసరి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డితో పాటు సచివాలయాల శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైవీయూ సీడీసీ డీన్‌గా ఆచార్య రఘుబాబు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీడీసీ) డీన్ గా ఆచార్య కె. రఘుబాబు బాధ్యతలు స్వీకరించారు. జియాలజీ డిపార్ట్‌మెంట్ ఆచార్యులైన రఘు బాబు సి డి సి డీన్ కార్యాలయంలో పూర్వపు డీన్ ఆచార్య వై.సుబ్బరాయుడు నుంచి బాధ్యతలు అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆచార్య రఘుబాబును ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి, పాలకమండలి సభ్యురాలు డా మాదక్క, ఆచార్యులు ఎన్. ఈశ్వర్ రెడ్డి, ఏజీ దాము , కె గంగయ్య, ఎంవి శంకర్, మోహన్ రాజు, సహాయ ఆచార్యులు, సహఆచార్యులు, సిబ్బంది అభినందించారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం చింతలజూటూరు గ్రామంలో బిజెపి పులివెందుల అసెంబ్లీ కన్వీనరు చంద్ర మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అనంతపురం కిమ్స్, సవేరా ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో మొత్తం 102 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రధాని మోదీ అలాగే అక్టోబరు గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి ఈ సందర్భంగా వెల్లడిం చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కోడిమూర్తి శ్రీరాములు, నవీన్, లక్ష్మినారాయణరెడ్డి, హరికృష్ణ, తేరా మహేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్ర ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు జన్మదినం సందర్భంగా కడప నగరంలోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం నందు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంది మండలం విజయ్ సిసిల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్ హాజరయ్యారు ముందుగా కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాడుతూ రాష్ట్ర ప్రజానీకానికి అండగా ఉంటున్న లక్కరాజు రామారావు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ప్రార్థించారు ఆ భగవంతుడు ఆయనకు ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించి మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని మనసారా కోరారు. అనంతరం నిరాశ్రయులందరికీ భోజనాలు వడ్డించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, జిల్లా ఆర్టిఐ చైర్మన్ మావిళ్ళ నరసింహులు, బోస్ పాల్గొన్నారు.

అంకిరెడ్డి ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - కమలాపురం : కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధా అంకిరెడ్డి(64) మంగళవారం మృతి మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అయితే బుధవారం మండల పరిధిలోని సి రాజుపాలెం సుధా అంకి రెడ్డి స్వగ్రామంలోనే అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వ హించారు. రాష్ట్ర ఉపాధ్య క్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకుడుపుత్తా లక్ష్మిరెడ్డి మండల నాయకులు ఘనంగా సుధా అంకిరెడ్డి మృతి దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎంతో కృషి చేశారని అంకిరెడ్డి మంచి నాయకుడిగా ఉండి ప్రజల ఆదరణ పొందిన వ్యక్తి అని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ లో మంచి నాయకుడు కోల్పోవడం జరిగిందని ఇది చాలా బాధాకర విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘువరెడ్డి మాజీఉప ఎంపీపీ వాసుదేవ రెడ్డి జిల్లా పార్లమెంట్ మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య రైతు సంఘం అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి నబి యాదవ్ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర 4వ డివిజన్ ఆర్కెనగర్ లోని గంగమ్మ తల్లి గుడి లో అమ్మవారికి పూజలు చేసి చంద్రబాబు నాయుడుకి ఆరోగ్యం బాగుండాలని, మనోధైర్యం ఇవ్వాలని, కడిగిన ముత్యంలా త్వరగా విడుదల కావాలని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అమ్మవారిని కోరుకోవడం జరిగింది. పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇంచార్జి మాధవిరెడ్డి సూచన మేరకు ఇంటింటికీ వెళ్లి చంద్ర బాబుకు జరిగిన అన్యాయం పై కరపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేష్, వర్దిబోయిన రాము, శివ, శ్రీను, వెంకట సుబ్బయ్య, బాలు, రాజీ, నందిని, పాటెమ్మ, రంగమ్మ, రమాదేవి, బోలా రాణి, చింతకాయల బాలమ్మ, గంగులమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-పులివెందుల: మహిళా సాధికారతే ముఖ్య మంత్రి జగన్ లక్ష్యమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొ న్నారు. పట్టణ పరిధిలోని గుంతబజార్ సచివాలయ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికస్వావలం బన సాధించేందుకు వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సమాజ పురోభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన సీఎం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మనందరం అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కౌన్సిలర్లు గాజుల శైలజ, పార్నపల్లె కిశోర్, ఖాదర్‌బాషా, సిద్దయ&, రవి, విజయనాయుడు, ఉలిమెల్ల శీను, మల్లికార్జునరెడ్డి, పద్మనాభరెడ్డి, మస్తాన్‌రావు, జగదీష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలో చీకటి రోజు: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సిపియస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీవితాలను అంధకారంలోకి నెడుతూ జిపియస్ ను శాసనసభలో ఆమోదించిన నిన్నటిరోజు (27-09-2023) రాష్ట్ర చరిత్రలో చీకటిరోజుగా మిగిలి పోతుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ నందు రమణారెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను నమ్మించి నట్టేట ముంచిందన్నారు.ఇచ్చిన హామీ మేరకు సిపియస్ ను రద్దు చేసి,మిగిలిన కొన్ని రాష్ట్రాల మాదిరి ఓపియస్ ను అమలు చేస్తారని వేయి కళ్లతో ఎదురు చూస్తున్న సిపియస్ ఉద్యోగుల కళ్లలో కారం కొట్టింది. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ కావాలని సంవత్సరాల తరబడి అడుగుతుంటే జీవితాలకు గ్యారంటీ లేని జిపియస్‌ను ఇస్తామనడం నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల భాధ్యత అని సుప్రీం కోర్టు ఒక పక్క చెబుతుంటే, దానిని కూడా పెడచెవిన పెట్టి నియంతృత్వధోరణితో జిపియస్‌ను శాసనసభలో ఆమోదించడం సరికాదన్నారు. ఉద్యోగులకు పెన్షన్ ఇస్తే రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతింటుందన్న ఆర్థికమంత్రి వ్యాఖ్యలు అర్థ రహితమన్నా రు. ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ ఇచ్చే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి

విశాలాంధ్ర- జమ్మలమడుగు: ప్రజలమనిషి, పెద్దాయన, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న అపరభగీరథుడు, నారా చంద్రబాబు నాయుడు గారిని అన్యాయంగా, అక్రమముగా, అరెస్ట్ చేసి, అబాసుపాలు చెయ్యాలని దృష్టతలంపుతో కేసుల మీద కేసు బనాయిస్తు, భాదపెడుతున్న చంద్రన్నను విడుదల చేయ్యాలని, జమ్మలమడుగు నియోజక వర్గ ఎస్సీ సెల్ కమిటీ, స్థానిక ఎంఆర్ఓ గారికి వినతిపత్రం ఇచ్చి, విడుదల చెయ్యలని కోరింది.ఈ కార్యక్రమములో నియోజక వర్గ ఇంచార్జి భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజక వర్గ అధ్యక్షుడు బిర్రు నెల్సన్ కుమార్, ఉపాధ్యక్షుడు, విశ్వనాథ్ (కాశీ) సోషల్ మీడియా హరిక్రిష్ణ, నాగార్జున, పాపోడు, లక్ష్మినారాయణ సురేష్, చంద్రశేఖర్, విజయ్ నారాయణ స్వామి, నందు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీ మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బడబాగ్ని వెంకట రమణరాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమసంఘం నూతన కార్యవర్గం కడప జిల్లాయందు ఏర్పాటుచేశామని, ఇందుకు గాను విజయవాడ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.వెంగళరావు ఆధ్వర్యంలో బీసీ సమాఖ్యకు చెందిన పలువు రు సభ్యులకు వివిధ హోదాలు కల్పించామని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర బీసీసమాఖ్య జనరల్ సెక్రటరీగా బడబాగ్ని వెంకటరమణరాజు, ప్రధాన కార్యదర్శిగా కత్తి విజయ్ కుమార్‌లను నియమించినట్లు, అదేవిధంగా జిల్లా గౌరవాధ్యక్షులుగా సందు శివనారాయణ, రామేశ్వరం ప్రభుకుమార్, ప్రధాన కార్యదర్శిగా జింక రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా జింక జయప్రకాష్, పాలగిరి సుధాకర్‌రాజు, సంయుక్త కార్యదర్శి రమేష్‌రాజులను నియమించినట్లు ఆయన తెలిపారు.

బాబుతో నేను అంటూ ప్రవీణ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు సంఘీభావంగా టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి చంద్రబాబు అరెస్ట్‌పై పట్టణంలోని 37వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నించి బాబుతోనే నేను అంటూ గొంతెత్తి చాటాలని ప్రజా చైతన్య కరపత్రాన్ని పంపిణి చేశారు. 92612 92612 అనే నంబరుకు మిస్ట్ కాల్ ఇచ్చి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకించాలని ప్రజలకు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంలో యువతకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిశ్యత్ కోసం నిరంతరం తపించే చంద్రబాబును రాజకీయ కక్షతోనే అక్రమ కేసు పెట్టారని, ఆధారలు లేని ఆరోపణలతో జైల్లో పెట్టి వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ పాలనా, అభివృద్ధి తక్కువ ఆర్భాటం ఎక్కువ అని, ఎన్ని కుట్రలు చేసిన చంద్రబాబు జైలు నుంచి బయటికి రావడం ఖాయం అని, 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టిపాడు గంగాధర్, వద్దిబాలుడు, కేవి కృష్ణారెడ్డి, మోతుకూరు వెంకటసుబ్బయ్య, దొరసానిపల్లె చంద్రాయుడు, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మేరువా మూర్తి, పాణ్యం సుబ్బరాయుడు, భోగాల లక్ష్మినారాయణమ్మతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వండి: ఆర్డీఓ

విశాలాంధ్ర-సిద్దవటం: గృహ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలని కడప ఆర్డీఓ ధర్మచంద్రా రెడ్డి ఆదేశించారు. సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం పక్కా గృహాల పై సమీక్షా సమావేశం జరిగింది. ఆర్డీఓ మాట్లాడుతూ మండల టీం సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులచే పక్కా గృహాలను నిర్మించాలన్నారు. ఏ సచివాలయం పరిధిలో లక్ష్యం ఇచ్చామో అక్కడే నివాసం ఉండి పక్కా గృహాలు త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. పక్కా గృహాల లక్ష్యాలు పూర్తి చేయని అధికారులకు షాకాజ్ నోటీసులు ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రెడ్డికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీదేవి, ఈఓపీఆర్డీ పులిరామ్ సింగ్, ఏపిఎం వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఇంచార్జి ఏఈ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంగరంగ వైభోగంగ శ్రీరంగని కల్యాణం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో బుధవారం శ్రీరంగనాథ స్వామి కల్యాణం అంగరంగ వైభోగంగా జరిగింది. నూలుపూజ పవిత్రోత్సవాలను పురస్కరిం చుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి వారి కల్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణల నడుమ స్వామి వారి పరిణయం ముగిసింది. ఆచార సంప్రదాయాల పద్ధతుల ప్రకారం ఏడాది సెప్టెం బరులో స్వామి వారికి నూలు పూజ ఉత్సవాలు, ఫిబ్రవరిలో స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ వివాహమహోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించి తీర్థప్రసాదాల ను స్వీకరించారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సివిల్‌సై రాష్ట్ర డైరెక్టరు హోలు గంగాధర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, సోమేశ్వరమ్మ, కాంబోజి మల్లికార్జున, మోటా రాజశేఖర్, అంగడి విజయలక్ష్మి, సూర్యలక్ష్మి, ఆలయ కార్యనిర్వణ అధికారి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మిద్దె
పరిశీలించిన చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రకాశ్ నగర్ కాలనీలో గత నాలుగు రోజు లుగా కురుస్తున్న వర్షాల ధాటికి అప్పిగాళ్ల కిట్టయ్య అనే వ్యక్తికి చెందిన నివాస గృహం కూలిపోయింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి కమీషనర్ జగన్నాథ్‌తో కలిసి బుధవారం కూలిన గృహాన్ని పరిశీలించారు. తాహసీల్దార్ నాగేశ్వరరావుతో మాట్లాడిన చైర్మన్ బాధితులకు ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రస్తుతం వారికి తక్షణ సాయం అందించా లని సూచించారు. కార్యక్రమంలో ఎరికల్‌రెడ్డి, ఆర్‌ఓ గంగిరెడ్డి పాల్గొన్నారు.

సిద్ధార్థ కౌశల్‌ను కలిసిన వైవియు విసి

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : యోగివేమన విద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ను మర్యా దపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా వచ్చిన సిద్ధార్థ కౌశల్‌కు ఆయన ఛాంబర్‌లో పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయానికి అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, పోలీస్ సిబ్బంది అవసరాన్ని ప్రస్తావనకు తెచ్చారు. విద్యాలయానికి , విద్యార్థులకు శాంతిభద్రతలపరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని నూతన ఎస్పీ పేర్కొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



నందలూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పర్హాన్ అహమద్ ఖాన్ విచ్చేయడం జరిగింది. మొట్టమొదటి అర్జీగా గ్రీన్ ఫీల్డ్ హైవేగా నిర్మిస్తున్న 716 రహదారి కోసము భూములు ఇచ్చిన సి క్యాటగిరి రైతులకు నష్ట పరిహారం చెల్లించలేదని ఆర్థికంగా నష్టపోవుచున్నామని, హైవే అధికారులు తమ పొలములో గల చెట్లను నిర్మాణాలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, తమకు నష్ట పరిహారం చెల్లించకుండా మా భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని బాధితులైన చొక్కరాజు రవీంద్ర రాజు, రావిళ్ళ ప్రసాద్ అర్జీలు ఇవ్వగా సదరు విషయాన్ని హైవే అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరిస్తానని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ పలు సమస్యలపై వినతిపత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ పర్హన్ అహమద్ ఖాన్‌కు అందజేశారు. ప్రధానంగా నందలూరులో మూతపడిన ఆల్విన్ ఫ్యాక్టరీ స్థానంలో

నూతన ప్రత్యామ్య పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అనేక సంవత్సరాలుగా బస్టాండ్ ప్రాంతంలోని గౌతమ్ నగర్ భారత్ గ్యాస్ బస్టాండు వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో వరదనీటి వలన ప్రతి ఏడాది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని వినతిపత్రం అందజేశారు. మండల ప్రజలు తమ ఫిర్యాదులను జాయింట్ కలెక్టర్‌కు అందజేయగా సంబంధిత అదికారులతో పరిశీలించి పరిష్కారం చేస్తామన్నారు.

రియల్ ఎస్టేట్ కలిపిన బంధం

ప్లాట్ల వ్యాపారంలో టీడీపీ, వైసీపీ భాయిభాయి- మీకింత..మాకింత అంటూ సర్దుకుపోతున్న రెండు పార్టీ నాయకులు

రాత్రి టీడీపీ..పగలు వైసీపీ.. ఇదేమి చోద్యం అంటూ ప్రజలు ఆగ్రహం

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ వైకాపా మధ్య 2024 సార్వత్రిక ఎన్నికల వేడి కాకపుట్టిస్తుంటే అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో మాత్రం అందుకు భిన్నంగా టీడీపీ వైకాపా నాయకులు దోస్త్ మేరా దోస్త్ తూ హై మేరీ జాన్ అంటూ చట్టాపట్టలేసుకుని తిరగడం స్థానిక ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. ఈ స్నేహబంధం వెనుక ఉన్న ఆంతర్యమేమిటనే విషయానికి వస్తే రియలేస్టేట్ కలిపిన భంధమే ఇంత దృఢంగా ఉండటానికి కారణమని ప్రజలు ముక్కుసూటిగా కుండబద్దలు కొడుతున్నారు.మేము అధికారంలో ఉన్నన్ని రోజులు రియలేస్టేట్ వ్యాపారంలో అధికారులతో ఇబ్బందులు తలెత్తకుండా మిమ్మల్ని కలుపుకుని భాగస్వాములను చేసుకుం టాం. ఒకవేళ మీరు అధికారంలోకి వస్తే మమ్మల్ని మా వర్గం వారిని భాగస్వాములుగా చేసుకుని వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తూ వాటాలు పంచుకునేలా వైకాపా,టీడీపీ రియలేస్టేట్ వ్యాపార బృందం ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఒప్పందం ప్రకారమే ఈ మధ్య ఓ వైకాపా నాయకుడు తన కుటుంబ సభ్యుడిని రంగంలోకి దింపి అప్పటికే రియలేస్టేట్ వ్యాపారంలో బాగా అనుభవం ఘడించిన కొందరు టీడీపీ నాయకులతో సంధి కుదిర్చి మీకింత మాకింత అనే తరహాలో రియలేస్టేట్ వ్యాపారంలో భాయి భాయీ అంటూ స్నేహ హస్తాన్ని అందించారు.దీంతో వ్యాపారంలో

అధికారపార్టీ అండదండలు ఎంతైనా అవసరం ఉంటుందని గ్రహించిన టీడీపీ నాయకులు స్నేహ హస్తాన్ని అందుకున్నారు. ఇంకేముంది మండలంలో ఎక్కడ వెంచర్లు వేయాలన్నా,ప్లాట్లు వెయ్యలన్నా,ధరలు నిర్ణయించాలన్నా, క్రయవిక్రయాలు జరగాలన్నా వారిదే హవా.అక్కడితో ఆగక వెంచర్లు,ప్లాట్లు,టీ స్టాల్ వద్ద సమూహాలుగా ఏర్పడి వైకాపా టీడీపీ నాయకులు రియలేస్టేట్ వ్యాపారం పై ప్రణాళికలు రచిస్తూ సమావేశాలు నిర్వహిస్తుండటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ఇదంతా నిశితంగా గమనిస్తున్న ప్రజలు రాత్రి టీడీపీ పగలు వైకాపా అంటూ వీరి వ్యవహార శైలిపై బాహాటంగానే దుమ్ము దులుపుతున్నారు.మరోవైపు పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కొందరు కార్యకర్తలు స్థానికంగా జరిగే తంతును ప్రత్యక్షంగా నియోజకవర్గ స్థాయి నాయకుల వద్ద,పరోక్షంగా వాట్సాప్ గ్రూపుల్లో వారి చర్యల పట్ల మండిపడుతున్నారు.మరోవైపు పత్రికల్లో, పలువేదికలపై నువ్వెంతంటే నువ్వెంత అని కారాలు మిరియాలు నూరుకునే రెండు పార్టీలు వారి స్వలాభాల కోసం సామాన్య కార్యకర్తలను ఎందుకు రెచ్చగొట్టడం అని ప్రజలు దుయ్యబడుతున్నారు. ఇంతా జరుతున్నా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న జిల్లా నాయకత్వం స్థానిక టీడీపీ వైకాపా నాయకుల చర్యలను సమర్థిస్తారా లేక క్రమశిక్షణా చర్యలు చేపడతారా వేచి చూడాలి.

సర్పంచ్ సొంత నిధులతో కాలువ పనులు

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని చొక్కాడ్ల పల్లి పంచాయతీ పురాండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ రుక్మిణమ్మ తన సొంత నిధులతో రెండు రోజుల నుండి కాలువ పనులు చేస్తున్నారు . గడచిన నాలుగు రోజుల నుండి వర్షాలు అధికమవడంతో వర్షపు నీరు గ్రామంలో ఇళ్లల్లోకి చేరింది స్పందించిన సర్పంచ్ జెసిబి సహాయంతో వర్షపు నీటిని కాలువ తీసి చెరువులోకి వెళ్లే విధంగా పనులు చేశారు. ఇళ్లల్లోకి వర్షపు నీరు చేయడం తో బియ్యం పప్పు ధాన్యాలు రాగులు వడ్లు తడిసిపోయి నట్టు బాధితులు తెలిపారు. సర్పంచ్ సహాయం మరువలేనిదని అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్ గెవన్న పాల్గొన్నారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

విశాలాంధ్ర- మదనపల్లి: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసి బెయిలు పై త్వరగా బయటకు రావాలని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కార్యాలయంలో ముస్లిం మత గురువులచే ప్రత్యేక ప్రార్థనలు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి, రెడ్డెమ్మ,జనార్దన్, చంద్రశేఖర, లవన్న, పవన్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన ఉరుసు మహోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పట్టణం పాతరాయచోటిలో వెలిసియున్న హజరత్ జమాలుల్లా బాబా వారి ఉరుసు మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దర్గాలోని బాబా మజార్లతో పాటు దర్గా ఆవరణాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పాత రాయచోటి పీర్ల మకాన్ నుంచి జెండాను ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాకు చేరుకుంది. అనంతరం గంధం ఉత్సవాన్ని నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. మిలాదున్నబి పురస్కరించుకొని నేడు ఉరుసు మహోత్సవం జరగనుంది. అదే విధంగా నేడు నిర్వహించబోయే అన్నదాన కార్యక్రమంలో భక్తాదులు విరివిగా పాల్గొని ఉరుసు ఉత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు హిందూ మహమ్మదీయ సోదరులను కోరారు.

జిల్లా స్థాయి పోటీలకు సుండుపల్లె విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 30మంది విద్యార్థులు వివిధ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న, ఫిజికల్ డైరెక్టర్లు రవీంద్ర రాజు,రాధారాణిలు తెలిపారు. ఎస్ జీ ఎఫ్ క్రీడలలో భాగంగా సుండుపల్లె ఉన్నత పాటశాల విద్యార్థులు వివిధ క్రీడలలో సుండు పల్లె మండల, రాజంపేట నియోజక వర్గ స్థాయిలలో అండర్ 14,అండర్17 బాలురు,బాలికల విభాగాలలో జరిగిన పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు. కబడ్డీ,సెటిల్,దీంతో నియోజక స్థాయి నుంచి జిల్లా స్థాయికి అండర్14,17 రెండు విభాగాలలో జరిగిన పోటీలలో సుండు పల్లె విద్యార్థులు స్థానం దక్కించు కోవడం విశేషం. కబడ్డీ రెండు విభాగాలలో బాలురు,బాలికల జిల్లా జట్టులో ఏడు మంది,బాల్ బ్యాడ్మింటన్ లో ఎనిమిది మంది, షటిల్ తీంలలో నలుగురు ,జిల్లా స్థాయి యోగా పోటీలకు తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు.అథ్లెటిక్స్ పోటీలలోను అండర్ 14,17విభాగాలలో జిల్లా స్థాయికి ఎనిమిది మంది బాల బాలికలు ఎంపికయ్యారు. వీరిలో ట్రిపుల్ జంప్‌లో ఇద్దరు బాలురు,ఇద్దరు బాలికలు,లాంగ్ జంప్ లో ఒక బాలిక,అండర్ 17డిస్కస్ త్రో లో బాలురు ఇద్దరు,ఒక బాలిక ఎంపికయ్యారు. ఇందులో భాగంగా బుధ వారం ప్రధానోపాధ్యాయులు జయన్న,ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్లను,జిల్లా స్థాయికి ఎంపికయిన విద్యార్థులను అభినందిస్తూ జిల్లా స్థాయి లోనూ తమ సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టులో స్థానం సాధించాలని విద్యార్థులకు సూచించారు.

15 లీటర్ల సారాయి స్వాధీనం.. ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: తమకు రాబడిన సమాచారము మేర కు కె.వి పల్లి మం డలము, బురుజు కాడపల్లి గ్రామము అడవి ప్రాంతంలో దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన రఫీ బాషా అనే అతను 15 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం అయినదని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.వై గురుప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఈబి లక్ష్మి నరసయ్య,, కానిస్టేబుల్‌లు సుధాకర్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠ రావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు, కాంప్లెక్స్ సెక్రెటరీ హెచ్ మనోహర్, ఆధ్వర్యంలో ఈ సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైనటువంటి ఎంపీపీ స్కూల్ బి రాచపల్లి లో పనిచేస్తున్న ఆదిమూలం రామచంద్ర కు మరియు ఎంపీపీ ఎస్ పాలనగారి పల్లె పాఠశాలలో పనిచేస్తున్న ఏ వెంకట్రామిరెడ్డికి కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ లు రామకృష్ణుడు, జయచంద్ర. ఉపాధ్యాయులు రఫీ, నరసింహారెడ్డి, రమేష్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు,

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-మదనపల్లి: చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు గుర్రం కొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ పథకాన్ని తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఏకైక నాయకుడని అలాంటి నాయకున్ని అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. 14 సంవత్సరాలు రాష్ట్ర అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేశారన్నారు రాష్ట్ర విభజన అనంతరం ప్రణాళికలతో రాష్ట్ర దిశ దశ మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో తరిగొండ రెడ్డన్న హరి ప్రసాద్ నాయుడు ఇక్బాల్ ఖాసీం ఆవిడ్ విజయ్ మహాత్మా రెడ్డి మౌలా భాస్కర్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర - రాజంపేట: రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని రక్షించవచ్చునని డిసిహెచ్ ఎస్ డాక్టర్ డేవిడ్ సాల్మన్ తెలియజేశారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ హెల్త్ మేళ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజంపేట ఏరియా ఆసుపత్రి నందుమెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సాల్మన్ మాట్లాడుతూ రక్త దానం అన్ని దానాలలోకి మహాదానమని పేర్కొన్నారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన దాతలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. పిపి యూనిట్ కొరకు కొత్తగా నిర్మిస్తున్న భవనాలలో వార్డు ఆపరేషన్ థియేటర్ కావాలని, ఏరియా ఆసుపత్రి నందు వీడియో కాన్ఫరెన్స్ గదిని ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డిని పోరాటం జరిగిందని తెలిపారు. వారి వినతుల పట్ల ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చెన్నకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేశ్వరరాజు, వైద్యులు శేఖర్, వికా స్, లక్ష్మీప్రసన్న, సౌజన్య, రాష్ట్ర సిహెచ్ఓఎస్ గౌరవ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, టీవీ సూపర్వైజర్ జయప్రకాష్, యు డి సి సిద్ధిరామయ్య, నీరజ పాల్గొన్నారు.

పెనుమూరు విద్యార్థిని మరణంపై నిజాలు నిగ్గు తేల్చండి



విశాలాంధ్ర-పీలేరు: పెనుమూరు విద్యార్థిని మరణం పై నిజా నిజాలు నిగ్గు తేల్చి, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో పీలేరు లోని అంబేద్కర్ కూడలి నందు ప్లకార్డులతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన బాధితురాలు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తే నాలుగు రోజుల తర్వాత స్థానిక ప్రజలు నిమజ్జనం కోసం ఒక బావి దగ్గరికి వెళ్తే అక్కడ బావిలో తేలాడుతున్న శవాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృత్యురాలు పెనుమూరి బాలిక అని నిర్ధారించుకున్నారు.తమ బిడ్డకు ఈత వచ్చు అని అలాంటి తమ బిడ్డ ఎందుకు ఆత్మహత్య చేసుకుంటుంది అని మృతురాలి తల్లి పలు అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది కావున పోలీస్ వారు నిస్పక్షపాతంగా నిజానిజాలు నిగ్గు తేల్చి, మృతురాలి కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. మృతురాలు యొక్క తల్లిదండ్రుల అనుమానాలు నిజమైతే నిందితులకు కఠినశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డకు అన్యాయం జరిగితే బుల్లెట్ కంటే వేగంగా మా జగనన్న వస్తారునని చెప్పిన మంత్రి రోజా ఈ సంఘటనపై స్పందించి మృతురాలి కుటుంబానికి అండగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సంపత్ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ అక్రమం

విశాలాంధ్ర - రాజంపేట: టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అరెస్ట్ అక్రమమని రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి గంట నరహరి అన్నారు. స్కిల్ స్కాం కేసులో టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపడంతో బుధవారం రాజమండ్రి లో నారా భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతు ప్రపంచ దేశాల దృష్టి లో పేరు ప్రఖ్యాతలు సంపాదించి, తెలుగు జాతి కోసం అహర్ని శలు శ్రమించిన నాయకుడు మీద అక్రమ కేసుల్లో ఇరికించి సునకా నందం పొందుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. 45 ఏళ్ల నుండి ప్రజా సేవ కోసమే చంద్రబాబు రాజకీయాల్లో ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో రాజంపేట పరిధిలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

లేగ దూడల ప్రదర్శన విజయవంతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలోని శెట్టిగుంట-2 లో బుధవారం జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమం సందర్భంగా కోడూరు పశువైద్య శాఖ అద్వర్యంలో నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన విజయవంతం అయింది. శెట్టగుంట, జ్యోతి కాలనీ, ఎస్. ఉప్పరపల్లి,కెఆర్ కండ్రిక, వెంకటరెడ్డి పల్లి, యానాదిపల్లి గ్రామాల పశురైతులు తమ లేగ దూడలను తీసుకువచ్చి పోటీలలో పాల్గొన్నా రు. ఎస్. ఉప్పరపల్లికి చెందిన కేశవరెడ్డి పశురైతుకు 25 రోజుల పెయ్య ఎనుముదూడకు ప్రథమ బహుమతి, కెఆర్ కండ్రిక కు చెందిన పశురైతు శ్రీకాంత్ 30 రోజుల హెచ్ ఎఫ్ దూడకు ద్వితీయ బహుమతి, జ్యోతి కాలనీకి చెందిన లాలమ్మ పశురైతుకు చెందిన 20 రోజుల సాహివాల్ దూడకు తృతీయ బహుమతి అందజేసి కృత్రిమ గర్భధారణ కార్యక్రమానికి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ఇఒ డిఎల్ డిఏ రమేష్, రాజంపేట డిడి విజయభాస్కర్ రావు, చిట్వేల్ ఎడి కెడి ప్రసాద్, రైల్వేకోడూరు ఎడి సురేష్ రాజు,పశువైద్యాధికారులు ప్రతాప్, నాగశిరీష్, శివశంకర్, సాంబశివరావు, జనార్ధన్, బాలసుబ్రమణ్యం మరియు పశు రైతులు లేగ దూడల ప్రదర్శన లో పాల్గొని విజయవంతం చేశారు.

వెలుగు పాఠశాలలో హెల్త్ క్యాంప్

విశాలాంధ్ర -మదనపల్లి : గ్రహణ మొర్రి అరుదైన చికిత్స కొరకు స్క్రీనింగ్ క్యాంపు 25, 26,27 తేదీలలో వరుసగా కుప్పం, చిత్తూరు, మదనపల్లి నందు నిర్వహించారు. ఇందులో మొత్తం 30 మందిని గుర్తించగా 16 మంది మాత్రమే అర్హులుగా ఎంపిక చేశారు. వీరికి బెంగుళూరు ప్రముఖ వైద్యశాల కిండర్ ఉమెన్స్ హాస్పిటల్ ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించడానికి తగిన వారిగా గుర్తించి వారికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలియపరిచారు. ఈ కార్యక్రమం వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ క్యాంపు ను వెలుగు ప్రత్యేక పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఆకాష్ - ఇంగా ఫౌండేషన్ , బెంగుళూరు, నాగేంద్ర ప్రసాద్ , సర్వశిక్ష అభియాన్, మదనపల్లి, విక్టరీ ఇండియా సిబ్బంది మోహన్ , రాజా, కన్వీనర్ భాగ్యలక్ష్మి, స్వీటీ పాల్గొన్నారు.

మూడవ విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మొదటి సంవత్సరం చేరుటకు మూడవ విడత అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అని కళాశాల ప్రిన్సిపాల్ జె కృష్ణమూర్తి తెలియజేశారు. రాష్ట్రమునందు వివిధ సెట్లలో సీట్లు రానటువంటి ఇంటర్మీడియట్ పాస్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థుల కొరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ వారు ఈ మూడో విడత అడ్మిషన్లను ప్రారంభించడం జరిగింది. కావున ఇంతవరకు డిగ్రీలో చేరనటువం టి విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు. వివరాలకు 9440080402 సెల్ నెంబర్ ను సంప్రదించవచ్చు.

20ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర -సుండుపల్లి : మండల పరిధిలోని పించా ప్రాజెక్టు సమీపంలో ఎర్రచందనం దుంగలను కారులో లోడ్ చేస్తున్న ఐదు మందిని అరెస్టు చేసి, వారి నుంచి 20ఎర్ర చందనం దుంగలను, ఒక కారును, మరో మూడు మోటారు సైకిళ్లను ఎర్రచందనం తిరుపతి టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో రిజర్వు ఇనస్పెక్టర్ సురేశ్ కుమార్ రెడ్డి , ఆర్ఎస్ఐ విశ్వనాథ్ టీమ్ తిరుపతి వచ్చి సానిపాయ రేంజి అటవీ ప్రాంత పరిధిలోని జిల్లేళ్ల మంద అటవీ సమీప పింఛా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండగా, ఒక కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టు ముట్టి పరిశీలించగా కారులో 10 దుంగలు, సమీపంలోనే మరో 10ఎర్రచందనం దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించగా తమిళనాడు తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకాకు చెందిన బాలు (36), సీ.కృష్ణన్ (30), వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన ప్రభు శంకరన్ (29), ప్రభు జయరామన్ (33), ఎస్. అరుల్ (20)లుగా వెల్లడి కావడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీరి నుంచి 20ఎర్రచందనం దుంగలతో పాటు, ఒక కారు, మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి టాస్క్ పోర్సు పోలీసు స్టేషన్ ఎస్ఐ మోహన్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని కర్నూల్ రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అభినందించి, రివార్డులు ప్రకటించినట్లు తెలిసింది.

భవ్యశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వడ్డెర కులానికి చెందిన ఇంటర్మీడియట్ చదువుతున్న భవ్యశ్రీ అనే విద్యార్థినిని అత్యంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం ,వేణుగోపాలపురం వడ్డెర కులానికి చెందిన 17 సంవత్సరాల భవ్య శ్రీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుకుంటుండగా, పెనుమూరు మండలానికి చెందిన ముగ్గురు యువకులు భవ్యశ్రీని ప్రేమించమని వెంటపడేవారని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 17వ తేదీ నుండి భవ్య శ్రీ ఇంటికి రాకుండా కనిపించకుండా పోయిందని తెలిపారు. భవ్య శ్రీ తల్లిదండ్రులు ఈనెల 18వ తేదీనే పోలీసు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు స్పందించని కారణంగా, భవ్య శ్రీ హత్యకు గురి కాబడిందని 20 వ తేదీన వెలుగులోనికి వచ్చిందని తెలిపారు. హంతకులు భవ్యశ్రీ జుట్టు కోసేసి ,కళ్ళను పూర్తిగా తొలగించి ,పళ్ళను ఊడగొట్టి అత్యంత కిరాతకంగా హత్య చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిందని తెలిపారు. భవ్య శ్రీ నీ హత్య చేసిన అగంతకులను కఠినంగా శిక్షించాలని ఎస్పీని కోరినట్లుగా తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, ముస్లిం మైనారిటీలపై మరియు మహిళల పైన అత్యంత పాసవికంగా దాడులు జరుగుతున్నాయని ఈ దాడుల నిరోధానికి తగు పటిష్టమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా ఎస్పీని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల హరికుమార్, నాయకులు పండరయ్య ,సుధాకర్, పెద్ద గంగులయ్య, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

85 స్కాములు ఉన్న జగన్ జీవితం ఇక జైల్లోనే: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక నియంతలా వ్యవహరిస్తూ పోలీసులు అడ్డంపెట్టుకుని యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే పరిస్థితి తెచ్చుకోవద్దంటూ మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, జనసేన రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ ముకరం చాంద్ హెచ్చరించారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా బుధవారం 15వ రోజు రిలే నిరాహార దీక్షలకు టిడిపి, జనసేన నేతలు అధిక సంఖ్యలో హాజరై కలిసి పోరాడుదాం కచ్చితంగా 175 కు 175 అసెంబ్లీ స్థానాలు సాధించి అధికారంలోకి వస్తాం అని నినాదాలు చేశారు.అనంతరం బత్యాల మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందన్నారు . కుట్ర రాజకీయాలతో ఇప్పటివరకు ప్రతిపక్షాలు ప్రజాసంఘాలు సహనాన్ని పరీక్షించారని ,ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల ఆగ్రహ జ్వాలలు తట్టుకోలేరన్న విషయం తెలుసుకోవాలని వైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనసేన రాజంపేట పార్లమెంటు కన్వీనర్ ముకరం చాంద్ మాట్లాడుతూ ఓవైసీ అసరుద్దీన్ చంద్రుడు జైల్లో సురక్షితంగా ఉన్నాడని వెటకారంగా మాట్లాడడం ఆయనకు ఎంత మాత్రం తగదని మైనార్టీ భాషలో తనదైన శైలిలో దమ్ముంటే ఓవైసీ అసరుద్దీన్ ఆంధ్రకు వచ్చి ఇక్కడ ఏం జరిగిందో తెలుసుకోవాలని సవాల్ విసిరారు. ఎక్కడో కూర్చుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబుపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జగన్ బడిలో మీరు కూడా చదివారు కాబట్టే ఇలా మాట్లాడుతున్నారని జగన్ తర్వాత మీరు కూడా జైలుకు వెళ్లాల్సి వస్తుందని అది గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండలంలోని పోలి, పలు గ్రామ పంచాయతీల నుండి మరియు సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట మండలాల లోని టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఇంకా పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంకిరెడ్డి ఆత్మకు శాంతి ప్రసాదించాలి

అంత్య క్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన కమలాపురం ప్రజా నాయకుడు సత్య సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : మండలం పరిధిలోని సి రాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధా అంకిరెడ్డి ఆత్మకు శాంతిని భగవంతుడు ప్రసాదించాలని తెలుగుదేశం రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కోరారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలో సన్ షైన్ ఆసుపత్రి చికిత్స పొందుతూ మృతి చెందిన అంకిరెడ్డి మృత దేహానికి సాయినాథ్ శర్మ బోధిక గాయానికి పూల మాల వేసి ఘనంగానివాళులర్పించారు.బుధవారం సి. రాజు పాలెం గ్రామం లో ఉదయం జరిగిన సుధా అంకిరెడ్డి భూస్థాపిత అంత్య క్రియలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కమలాపురం నియోజక వర్గ ప్రజా నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ హాజరయ్యారు . ప్రజా నాయకుడిగా అంకిరెడ్డి అనేకమంది పేద ప్రజానీకానికి సేవ చేసారని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎంపిటిసి సభ్యుడిగా సేవ చేసారన్నారు.అంకిరెడ్డి మృతి వారి కుటుంబానితో పాటు అనేకమంది ఆయన అభిమానులకు తీరని లోటన్నారు .ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆయన కుమారులు రాజారెడ్డి, కిషోర్ ఆయన సోదరుడు సుధాకర్ రెడ్డి అంకిరెడ్డిని బ్రతికించుకోవడానికి, లక్షలాది రూపాయలు వెచ్చించి చికిత్స చేపించి చేసిన శ్రమ ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి కుమారులు కిషోర్ రెడ్డి రాజారెడ్డి ఆయన సోదరుడు సుధాకర్ రెడ్డి లను సాయినాథ్ శర్మ పరామర్శించారు. ఆయనతో పాటు సాయినాథ్ శర్మ అభిమాన నాయకులు రాసుబ్బారెడ్డి నాగేంద్ర రెడ్డి పెద్దచెప్పలి ఎంపిటిసి నాగరాజ అచారి మాజీ సర్పంచ్‌రాయచోటి సుధాకర్ మైనారిటీ నాయకుడు షకూర్ ఎస్సీ నాయకులు కొవ్వూరు నరసింహులు నామాల రాజభాస్కర్ నవీన్ తదితరులు భారీగా పాల్గొన్నారు.

సబ్సిడీ పేరుతో రైతులను మోసం చేసి రూ.2870 ఎవరు జేబులు నింపడానికి

విశాలాంధ్ర - కమలాపురం : రైతుసంక్షేమమా? రైతులతో వ్యాపారమా? వైసిపి ప్రభుత్వం పై విరుచుకుపడ్డ కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రైతు అధ్యక్షులు చాపాటి ప్రభాకర్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు బొగేటి రవీంద్రారెడ్డి స్థానిక రైల్వే గెట్ సమీపంలోనికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశం మాట్లాడుతూసబ్సిడీ పేరుతో రైతులను మోసం చేసిన రూ.2870 ఎవరు జేబులు నింపడానికి అని వారు తెలిపారు ప్రపంచానికిఆదర్శం అని చెప్పుకుంటున్న రైతు భరోసా కేంద్రాల్లో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న వ్యాపారం క్వింటా బుడ్డ శనగలను రూ.5230 కు రైతుల వద్ద కొని తిరిగి అవే శనగలను రూ.8100 లకు రైతులకు అమ్మడం సంక్షేమమా? మీరు మీ నాయకులు చేసే వ్యాపారమా సరైనదే కాదా అని అన్నారు.బుడ్డశనగలు బహిరంగ మార్కెట్ దుకాణంలో కూడా రూ6000ఉన్నాయి వారు తెలిపారు.రూ. 8100లకు అమ్మడమే కాకుండా 40 పర్సెంట్ సబ్సిడీ పేరుతో మీ నాయకుల జేబులనునింపడానికి ,రైతులను ఇంకా ఎంతకాలం మోసం చేస్తారు అని వారు ఆవేదన వ్యక్తపరిచారు 100కేజీ బుడ్డ సెనగలపై ఆరు నెలల్లో రూ. 2870 రైతును అడ్డం పెట్టుకొని సంపాదించిన వైసిపి ప్రభుత్వం సంక్షేమవుతుందా? వ్యాపారమవుతుందా ?ప్రజలందరూ కూడా తెలుసుకోవాలి విషయం అని అన్నారు. రైతును అడ్డం పెట్టుకుని సంపాదించిన రూ. 2870వైసిపి నాయకుల జేబులు నింపడానికి తప్ప రైతు సంక్షేమం ఎలా అవుతుంది నిజంగా రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ధరలో 50 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేయాలని రైతు అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి వైసీపీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కమలాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శిరిగిరెడ్డి రాఘవరెడ్డి, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్‌యాదవ్,మండలతెలుగు యువత అధ్యక్షులు ఎర్రబల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాచపల్లి గ్రామంలో నేను సైతం బాబుతో కార్యక్రమం



విశాలాంధ్ర-రామాపురం: నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అలాంటి వ్యక్తిని జైల్లో పెట్టడం అన్యాయమని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలం రాచపల్లి పంచాయతీ గంగనేరు క్వార్టర్స్ లో బుధవారం రమేష్ కుమార్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులతో నేను సైతం బాబుతోనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించడంతో వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు పొంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే చంద్రబాబు నాయుడు పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎటువంటి ఆధారాలు లేని కేసుల్లో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ప్రజా ఆగ్రహాన్ని జగన్ వచ్చే ఎన్నికల్లో చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండల టిడిపి ఇంచార్జ్ చింతపించల రామకృష్ణ గౌడ్. టిడిపి నాయకులు రామాంజులు నాయుడు. గాలివీటి నాగేందర్ రెడ్డి. రవీంద్రారెడ్డి. మదన. చాన్ భాష. శివారెడ్డి. వంగిమళ్ళ నాగభూషణ్ రెడ్డి. సుబ్బరామయ్య. స్వామి. రామ్మోహన్. యువ రాజ్. ఖలీల్. గంగిరెడ్డి. నాగ బస్ రెడ్డి. సలాం. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ: బాబు తో నేను కార్యక్రమాలను గ్రామ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టిడిపి అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జిలు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా బాబుతో నేను కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భవ్యశ్రీకి హత్య చేసిన వారికి తక్షణమే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - మదనపల్లి: చిత్తూరు జిల్లా పెనుమూరులో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని భవ్యశ్రీని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన చేయడం జరిగింది.హత్య జరిగి ఎన్ని రోజులైనా హత్య చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం చాలా బాధాకరమని పునీత్ అన్నారు అలాగే మహిళా మంత్రి అయిన రోజా గారు 2019 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై ఎలాంటి దాడులు జరిగినా ఎలాంటి హత్యలు జరిగిన గనుకన్నా ముందు మా అన్న జగనన్న వస్తాడని చెప్పిన మహిళా మంత్రి గారు ఈరోజు వారి నియోజవర్గం చాలా దగ్గర ఆయన పెనుమూరులో ఇంత దారుణమైన హత్య జరిగితే మరి మంత్రి దానిపై స్పందించకపోవడం చాలా బాధాకరమని అలాగే టిడిపి జనసేనలో ఉన్న వీర మహిళలు గాని వీరవనితలు గాని వసాటి బాలికకు ఇలా జరిగితే వాటిపై స్పందించ పోవడం చాలా బాధాకరమని పునీత్ పేర్కొన్నారు, అలాగే ఈ హత్యకు పాల్పడిన వారిని వెంటనే దిశా చట్టం కింద మరియు మహిళలకు సంబంధించిన ఏ చట్టం వర్తిస్తుందో ఆ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే వాళ్ళని ఉరితీయాలని ఈ సందర్భంగ పునీత్ పేర్కొన్నాడు బి వై ఎస్ చిరు హరీష్ సంతోష్ గణేష్ నవీన్ సుధాకర్ బాబా పూర్ణ జగదీష్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును యావత్ ప్రపంచం గమనిస్తుంది: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును యావత్ ప్రపంచమంతా గమనిస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. కస్తూరి ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 15వ రోజుకు చేరుకున్నాయి. వై కోట చెందిన టిడిపి నాయకుల రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడం ఈ దుర్మార్గ ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామన్నారు.వైసిపి అరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డా యని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోసంరెడ్డి అక్రమ కేసులు పెట్టడానికి తప్ప ఇంక దేనికి పనికిరాడని విమర్శించారు. అక్రమ కేసులు బనాయించినా జైలుకు పంపించినా ఉద్యమాలు మాత్రం ఆగవ్ కొనసాగిస్తామని వైసిపి అరాచక ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ అక్రమ కేసుకు బలంలేదని నిలబడదని ప్రపంచ దేశాలలోని మేధావులు అందరూ ముక్త కంఠంతో పేర్కొ న్నారన్నారు.అంతే కాకుండా చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. టిడిపి నాయకులు పులేల రమేష్ బాబు, కమతం నాగరాజు, గంగరాజు వెంకటేశ్వరరాజు, కెకె చౌదరి, యర్రగుంట్ల జయప్రకాష్, కస్తూరి నాగరాజ చౌదరి, అడపాల బాలాజీ, బిల్లా కృష్ణమూర్తి, నారా యణ, సురేష్ వర్మ, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, మద్దిన గిరినా యుడు, దుద్యాల అనితదీప్తి, తేనేపల్లి చిన్న తదితరులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు.

చెయ్యని తప్పుకు చంద్రబాబును జైలు పంపడం అన్యాయం

- ఇంటింట ప్రచారంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏ తప్పు చేయని నాయకుడు చంద్రబాబు నాయుడని,అన్యాయంగా ఆయనను జైలుకు పంపడం దారుణమని ఏ ఇంటికి వెళ్ళినా ప్రతి ఇంట..ప్రతి మహిళ నోటా అదే మాట వస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్నారు.మంగళవారం ఆయన నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామపురంలో ఇంటి ంటికి వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వివరిస్తూ,చంద్రబాబుతో నేను అనే కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్తుడికి ఎలాంటి బుద్ధులు ఉంటాయో అలాంటి బుద్ధులు అలాంటి చరిత్ర కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి సైకో జగన్మోహన్ రెడ్డి అన్నారు.రాజకీయ చాణిక్యుడు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న సంక్షేమ ప్రదాత,మహానేత 74 ఏళ్ల వయసున్న చంద్రబాబును జైల్లో పెట్టడం జగన్మోహన్ రెడ్డికి మంచిది కాదన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టి శ్లోకానందం పొందుతున్న సైకోలకు తగిన శిక్ష దేవుడు తొందరలో విధిస్తాడంటూ మహిళలు,వృద్ధులు,యువత ఇలా ప్రతి ఒక్కరి నోట వస్తున్న మాట ఇదేనన్నారు.వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా తట్టా బుట్టా సర్దుకుని వైసీపీ నాయకులు ఇంటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని చాలా సర్వేలు చెబుతున్నాయన్నారు.సైకో ముఖ్యమంత్రితో పాటు వైసిపి వైసీపీ నేతలు చంద్రబాబుపై ఎన్ని సెక్షన్లు వాడినా చివరకు న్యాయం,ధర్మం గెలుస్తుందనే విషయం వైసిపి నాయకులు అర్థం తెలుసుకో వాలన్నారు.నేర చరిత్ర కలిగిన వారు గతంలో ఎవరు కూడా బాగుపడిన దాఖలాలు లేవని,చివరకు వారు కాలగర్భంలో కలవక తప్పదన్నారు. అనంతరం నేను సైతం బాబు తోనే అనే కార్యక్రమంలో ప్రజలు వారే ముందుకు వచ్చి బాబు తోనే మేము అనే సంతకాలు పెట్టడం జరిగిందన్నారు బాబుకు మేము తోడుంటాము మా ప్రాణాలైనా చంద్రబాబు కొరకు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి బీ సీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ గుట్టబాబు తెలుగు యువత రాజంపేట కార్యదర్శి జావీద్ ప్రసార కార్యదర్శి రఫీ ఆటో ఖాదర్‌బాషాసలీం రజాక్ అయుబ్ తన్నుమియా సోషల్ మీడియా నాయకులు ,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై అధికారులు దృష్టి పెట్టండి: ఎంపిపి

విశాలాంధ్ర- గాలివీడు: ప్రజా సమస్యలపైన అధికారులు దృష్టి పెట్టాలని ఎంపిపి జల్లా పద్మావతమ్మ పిలుపునిచ్చారు.బుధవారం ఎంపీడీఓ శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఆమె సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం మండల వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అధికారులు కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రేపటి భావితరాలకు, ప్రభుత్వ కార్య కలాపాల అవసరాలకు ప్రభుత్వ భూమిని మిగల్చకుండా కబ్జాదారులు కబ్జా చేస్తున్నార న్నారు.మరోపక్క పంచాయతీ అనుమతులు లేకుండా కొందరు రియలేస్టేట్ వ్యాపారులు ప్లాట్లు వేస్తున్నారని,పంచాయతీ నియమ నిబంధనలు అనుసరించకుండా విచ్చలవిడిగా రియలేస్టేట్ వ్యాపారాలు వెంచర్లు వెయ్యడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంచర్ల ఏర్పాట్లలో పంచాయతీ అనుమతులు తీసుకుంటే కాలనీల్లో మౌలిక సదుపయాలు కల్పిస్తామన్నారు.రెవెన్యూ వ్యవస్థలో దళారీ తనంతో పాటూ సర్వేయర్ వ్యవస్థ చాలా దారుణంగా వుందన్నారు.దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు తప్ప వేరే ఉపయోగం లేదన్నారు . గ్రామ సచివాలయం వ్యవస్థలో ప్రజల సమస్యల పట్ల ఇప్పటికిప్పుడు స్పందించి పరిష్కార మార్గం చూపడమే సచివాలయ వ్యవస్థ ధ్యేయమన్నారు.అందుకు భిన్నంగా సచివాలయంలో పనిచేసే సర్వేయర్ లు, వీఆర్వో లు అందుబాటులో వుండటం లేదని ప్రజా సమస్యలు వారు గాలికొదిలేశారన్నారు.ప్రజాప్రతినిధులు గా మేము జగనన్న కాలనీ సమస్యలపై అనేకమార్లు హద్దుల కోసం మండల సర్వేయర్ ను కోరితే ఆయన ప్రజాప్రతినిధులకు చుక్కలు చూపెడుతున్నరని సభా దృష్టికి తెచ్చారు.అధికారుల తీరు మారకుంటే ప్రజా ప్రతినిదులంతా వారిపైన ఉన్నతాధికారులు కు ఫిర్యాదు చేసి తదుపరి చర్యలకు ఉపక్రమించాల్సి వుంటుందన్నారు. అంతరం అయా శాఖ అధి,కారులు వారి శాఖలకు సంభవించిన నివేదికలను వివరిస్తూ సభలో ప్రవేశపెట్టారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపీ 2 శ్రీనువాసులు, మండలస్థాయి అధికారులు,సర్పంచ్ లు ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

15వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డును అక్రమంగా అరెస్ట్ చేయడంతో ఆయనకు మద్దతుగా మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టాసుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు మైదుకూరులో 15వ రోజుకు చేరడంతో అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి బి.మఠం నాయకులతో మైదుకూరులో దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సోదరుడితో కలిసి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై అధికార పార్టీ అక్రమ కేసులు పెట్టి, తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపిచడం దారుణం అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైకాపాకు తగిన బుద్ది చెబుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో పుట్టా సుధాకర్‌యా దవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ దీక్షలో బి.మఠం టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూజశివయ్య యాదవ్, సుధాకర్‌యాదవ్, రేకులకుంట టీడీపీ నాయకులు, గొడ్లవీడు మాజీ సర్పంచ్ జయరామిరెడ్డితో పాటు వివిధ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓపిఎస్ హామీ ఇచ్చి, జిపిఎస్‌తో వెన్నుపోటు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : అసెంబ్లీలో జిపిఎస్ బిల్లును బుధవారం ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టడంతో కడప జిల్లా ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో సిపిఎస్ ఉద్యోగులు జిపిఎస్ పత్రాలను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మా డబ్బుతో మీరిచ్చే జిపిఎస్ మాకొద్దని, హామీ ఇచ్చింది ఓ పి ఎస్ అయితే మమ్మల్ని ముంచింది జిపిఎస్ అని అన్నారు. గెలవడానికి ఓపిఎస్ హామీ ఇచ్చి, జిపిఎస్ తో వెన్నుపోటు పొడిచారని ప్రభుత్వాన్ని విమర్శించారు. మేము దాచుకున్న డబ్బులు కాజేసే జిపిఎస్ మాకు వద్దు అని అన్నారు. సిపిఎస్ ముళ్ళు తీసి జిపిఎస్ మేకును మా హృదయాలలో గుచ్చారని అన్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ ఆకాంక్షలకు వ్యతిరేకంగా జిపిఎస్ బిల్లును శాసనసభలో ఆమోదించడం దుర్మార్గపు చర్య అని, ఈరోజు సిపిఎస్ ఉద్యోగులకు చీకటి రోజు అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వారంలోపే రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట తప్పి నాలుగున్నరేళ్ళ తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు భిన్నంగా శాసనసభలో జిపిఎస్ బిల్లును ఆమోదించి, ఉద్యోగులకు ఇచ్చిన హామీని శాసనసభ సాక్షిగా అపహాస్యం పాలు చేశార న్నారు. జిపిఎస్ బిల్లును ఆమోదించడం ద్వారా సిపిఎస్ ఉద్యోగుల ఆశలను రాష్ట్ర ప్రభుత్వం చిదిమేసిం దని ఆరోపించారు. ఈ రోజు సిపిఎస్ ఉద్యోగులందరికీ చీకటి రోజు, దుర్దినం అని వారు పేర్కొన్నారు. జి.పి.ఎస్. వద్దని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా జి.పి.ఎస్. బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి, ఆమోదించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యారెంటీ లేని పెన్షన్ స్కీమ్ కు గ్యారెంటీ పెన్షన్ అని పేరు పెట్టడం ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడమేనని వారు ఆరోపించారు. ఏ రాష్ట్రంలో లేని కొత్త విధానం, దేశానికే ఆదర్శం అని ప్రభుత్వం చెబుతున్నదని, ఉద్యోగి నుండి కంట్రిబ్యూషన్ కట్టించుకొనే విధానం దేశానికే ఆదర్శమెలా అవుతుందని వారు ప్రశ్నించారు. ఇచ్చిన హామీని అమలు చేయకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు భిన్నంగా చర్యలు చేపడుతున్న ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించక తప్పదన్నారు భవిష్యత్తులో జి.పి.ఎస్. చట్టం రద్దు, పాతపెన్షన్ సాధించడం కోసం కలిసి వచ్చే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నేతలు రాజేంద్ర ప్రసాద్, హరినాథ్ రెడ్డి, అవ్వరు పెద్ద రెడ్డయ్య, తిరుపాలయ్య, ప్రభూషన్, ఖదీర్ అహ్మద్, అగస్టీన్ బాబు, బ్రహ్మయ్యతదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల్ మీట్

విశాలాంధ్ర -బి కొత్తకోట: మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఉదయం లేటుగా సమావేశమైన ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసి సింగల్ బిండో అధ్యక్షుడు హాజరయ్యారు ఈ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నోరు ఇప్పకపోవడంతో ఎంపీడీవో శంకరయ్య జోక్యం చేసుకొని మీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. అయినా జా ప్రజలు స్పందించకపోవడంతో సభ తూతూ మంత్రంగా ముగిసింది ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీనరసమ్మ మాట్లాడుతూ మీ గ్రామాలలో నీటి వసతి డ్రైనేజీ మౌలిక సదుపాయాల గురించి సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని సభ్యులను కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య సింగల్ బిండో చైర్మన్ అమర్నాథ్ జడ్పిటిసి రామచంద్రయ్య వైస్ ఎంపీపీ ఖాదరవల్లి అన్ని శాఖల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

డిప్రెషన్ మరియు పోస్ట్ కోవిడ్ అండ్ ఇంక్లిట్ 'ఇన్ కార్డియాక్ ఫెయిల్యూర్స్‌పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక ఎంజెఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల, పీలేరులో డిప్రెషన్, పోస్ట్ కోవిడ్ అండ్ ఇంగ్లీజ్ ఇన్ కార్డియాక్ ఫెయిల్యూర్స్ పైన అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా పీలేరు గవర్నమెంట్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఏ భారతి, పీజీ అనేస్తేషలో జిస్ట్ మరియు సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ వారు విద్యార్థులకు డిప్రెషన్ మరియు పోస్ట్ కోవిడ్ అండ్ ఇంక్రీజ్ ఇన్ కార్డియాక్ ఫెయిల్యూర్స్ వాటి పైన నేటి యువత ప్రతి చిన్న విషయానికి డిప్రెషన్ లోనౌ తున్నారని అలాగే హార్ట్ ఫెయిల్యూర్స్ కు గురి అవుతున్నారని చెప్పారు. ఇలాంటి వాటిని ఎలా ఎదు ర్కోవాలో విద్యార్థులకు కొన్ని ఉదాహరణలతో వివరించారు. అలాగే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ మరియు విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని కొనియాడారు. చివరగా ముఖ్య అతిధిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీణ గ్రేస్, ఎంబీఏ సురేష్ కంప్యూటర్ విభాగాధిపతి పాల్గొన్నారు.

రేగళ్లలో ఘనంగానా మట్టి-నా దేశం కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు:స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుందామని పీలేరు మండల పరిషత్ అధికారి డాక్టర్ టి.మురళి మోహన్ రెడ్డి, కలికిరి ఐటిబిపి ఇన్స్పెక్టర్ వైవీ రెడ్డి అన్నారు.బుధవారం పీలేరు మండలం రేగళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలికిరి ఐటిపిపి ఆధ్వర్యంలో "నా మట్టి-నా దేశం" కార్యక్రమం ఘనంగా జరిగింది.పై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు మండల పరిషత్ అధికారి డాక్టర్ టి.మురళి మోహన్ రెడ్డి మరియు ఐ.టి.బి.పి ఇన్స్పెక్టర్ వైవీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌవించుకునేందుకు ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో నిర్వహింపబడుతుందని అన్నారు.మన రాజధాని అయిన ఢిల్లీ లో కొత్తగా నిర్మించిన పార్లమెంట్ ఆవరణలో గల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందని తెలిపారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ ముగింపు ఉత్సవాలు జరుపుకుంటామని అన్నారు. రేగళ్లు బాలంవారిపల్లి సచివాలయ పరిధిలోని వాలంటీర్లు గ్రామాల నుండి పిడికెడు మట్టిని కలశంలో తీసుకువచ్చి ఐటిబిపి వారికి అందజేశారు. రేగళ్ల పురవీ ధులలో విద్యార్థులచే నినాదాలు ఇస్తూ డప్పు వాయిద్యాలతో భారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేగళ్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అలరింప జేసాయి. విద్యార్థుల భారతమాత, స్వాతంత్ర సమరయోధుల వేషధారణ అందర్నీ ఆకర్షించాయి. అనంతరం విద్యార్థులచే "పంచ్ ప్రాన్" ప్రతిజ్ఞ చేయించారు.పై కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే.పార్వతమ్మ, ఉపాధ్యాయులు జ్ఞాన ప్రకాష్, తెలుగు పండి తులు మస్తాన్ ఖాన్, ఆది కేశవులు నాయుడు, శ్రీనివాసులు, గుల్నార్ బేగం, రేగళ్లు సచివాల యం కార్యదర్శి అయ్యప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్స్ వినాయకం ప్రకాష్, నటరాజ్, డిజిటల్ అసిస్టెంట్స్ నురుల్లా, బాల మురళి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివప్రసాద్ రాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ కీర్తి, మహిళా పోలీస్ ఆఫ్రిన్, కలికిరి ఐటిబిపి సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమూరులోని భవ్య శ్రీ అత్యాచార నిందితుల్ని నడిరోడ్డులో ఉరితీయాలి

వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ నాయకుడు మలతోట నరేష్

విశాలాంధ్ర-పీలేరు: చిత్తూరు జిల్లాలోని పెనుమూరు గోపాలపురం నందు భవ్య శ్రీ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి పై గుర్తుతెలియని అగాంతులు చంపారని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు ముమ్మర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగ నాయకుడు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో కలికిరి పట్టణం నందు ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు అనంతరం ఆమె మృతికి గల కారణాలు వెంటనే పోలీసులు దర్యాప్తు అమ్మరం చేసి హత్య చేయబడి ఉంటే అలాంటి వారిని వెంటనే నడిరోడ్డులో ఉరితీసే విధంగా పోలీసులు కృషి చేయాలని డిమాండ్ చేశారుదీనిపై అధికారులు నాయకులు మంత్రులు స్పందిస్తూ కేసులు మమ్మర దర్యాప్తుకు రెండు బృందాలు ఏర్పాటు చేయడం కేసులు ముమ్మర దర్యాప్తు చేయడం చాలా మంచి నిర్ణయం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద విత్తన విద్యార్థులు పాల్గొన్నారు.

గణపయ్యా నీ దీవెనలు అందించయ్యా...

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విఘ్నాధిపతి గణపయ్యా... విఘ్నాలను తొలగించి ప్రజలకు నీ దీవెనలు అందించాయ్యా అని నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని శివ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు రాయచోటి నియోజక వర్గ టిడిపి నాయ కులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించ్చారు. ఈ సందర్భంగా ఆయన అభిమాని పదిలం శివ ఏర్పాటు చేసిన ఎద్దుల బండిని టెంకాయ కొట్టి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాంప్రసాద్ రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుని పర్వది నం సందర్భంగా వాడవాడలా ఉత్సవాలు వైభవంగా చేసుకోవడం శుభపరిణామం అన్నారు. గణనాధుని కృపకు పాత్రులై ఆయురారోగ్యాలతో వుండాలన్నారు. ప్రతి ఒక్కరూ భగవంతుణ్ణి భక్తి శ్రద్దలతో పూజించి దైవ భక్తిని అలవర్చుకోవాలని అన్నారు. తద్వారా మంచి ఆలోచనా విధానాలు సిద్ధించి మంచి జీవితం సొంతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చీప్ లిక్కర్ ఏరులై పారుతుంది

----- కడప నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రెడ్డప్ప గారి మాధవి -----

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో దశలవారీగా మద్య నిషేధం చేస్తానన్న జగన్, చీఫ్ లిక్కర్ ను ఏరులై పారిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి మండిపడ్డారు. నగరంలోని తండ్ర కోటేశ్వరమ్మ జూనియర్ కాలేజ్ వద్ద బుధవారం తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ, తెలుగు నాడు విద్యార్థి సమైక్య నాయకులు, చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరి ప్రసాద్ ను సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ జే బ్రాండ్ ద్వారా రాబడి తప్ప, ప్రజా ఆరోగ్యాల పై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని చెప్పారు. అధిక ధరలతో మద్యం అమ్మకాలతో మద్యం వ్యసనపరుల ఆర్థిక మూలాలను నిర్వీర్యం చేసి, ఆరోగ్యాలను పాడుచేసి, వారి కుటుంబాలను రోడ్ల పాలు చేస్తుందని తీవ్రస్థాయిలో ఆమె విరుచుకుపడ్డారు. మద్యం ఏరులై పారే అందుకా, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వనందుకా, రాజధాని అమరావతిని కాకుండా చేసినందుకా జగనన్న కావాలా అని నిలదీశారు. హక్కుల కోసం ఉద్యమాలు చేస్తే, పోలీసులతో అణచివేయాలని చూస్తే ఉద్యమాలు ఉప్పెనలా, జగన్ ప్రభుత్వాన్ని దహించి వేస్తుందని ఆమె హెచ్చరించారు. కడప నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కృష్ణమూర్తి చౌదరి మాట్లాడుతూ రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. అరెస్టులతో చంద్రబాబును కట్టడి చేయాలని చూడడం మూర?త్వమే అన్నారు. చంద్రబాబు బయటికి రావడం, రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. తెలంగాణ మంత్రి కేటీఆర్, జగన్ తో చేతులు కలిపారని విమర్శించారు. తెలంగాణలో చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసనలు వెల్లువెత్తుతుంటే, ఏపీకి సంబం ధించిన సమస్య తెలంగాణలో నిరసనలు, ర్యాలీలు చేయకూడదని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. యావత్తు ప్రపంచ దేశాల్లోనే చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తమవుతున్నాయన్నది, కేటీఆర్ గ్రహించాలన్నారు. టిడిపి పార్లమెంటు మీడియాకు ఆర్డినేటర్ జనార్దన్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో ఎటువంటి అవినీతి జరగలేదన్నది జగమెరిగిన సత్యం అని చెప్పారు. కేవలం ఎన్నికల్లో గెలవాలనే, చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించాలని ఆయన అభిప్రా యాన్ని వ్యక్తపరిచారు. ముందుగా రెడ్డప్ప గారి మాధవి, నాయకులతో కలిసి కాగితాల పెంట, మేకల దొడ్డి తదితర ప్రాంతాలలో చంద్రబాబుతో నేను, అనే కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, నగర అధ్యక్షుడు శివకొండ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, రెడ్డయ్య యాదవ్, శంకర్, పఠాన్ ఖజాపీర్ అమీర్, జిలాని భాష, అఫ్జల్, ఎంపీ సురేష్, బిట్ట శ్రీధర్, టిడిపి మహిళా నాయకురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.